ప్రభాత
తెలుగు దినపత్రిక
jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 63
పేజీలు : 5
వెల : 4
మల్కాజిగిరి
శుక్రవారం, 15-09-2023

జయభేరి దినపత్రిక, జయభేరి ఛానల్‌లో
నిఖార్సైన జర్నలిస్టులుగా నిలబడాలనుకుంటున్నారా?
అన్ని తరహా వార్తలు.. కథనాలు...
ఎలాంటి ఆంక్షలు లేకుండా రాయాలనుకుంటున్నారా?
మీ కలాలకు పదును పెట్టండి....
విలేకర్లు కావలెను
ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com
9391 544 889 call me

## తగ్గుదలలోనే బంగారం



**జయభేరి, ముంబై, సెప్టెంబర్ 14**

పసిడి ప్రియులకు మంచి సమయం రానే వచ్చిందని చెప్పొచ్చు. గోల్డ్, సిల్వర్ రేట్లు వరుసగా పడిపోతూ కొనేందుకు ఇదే మంచి సమయమని సంకేతాలు ఇస్తున్నట్లు ఉంది. ఈ మధ్య కాలంలో ఎన్నడూ లేనంతగా వరుస పతనం మనం చూడొచ్చు. అంతర్జాతీయ మార్కెట్లలో, దేశీయ మార్కెట్లలో ఇదే ధోరణి కనిపిస్తోంది. భారత మహిళలు పండగలు, ఇతర వేడుకలు, శుభకార్యాలు, వివాహాలు వంటి సమయాల్లో గోల్డ్ జువెలరీ ధరించేందుకు ఎక్కువగా ఇష్ట పడుతుంటారు. ఈ బంగారు ఆభరణాల అలంకరణ వారి అందాన్ని మిగతా 2 లో



2 లో

# ఆర్టీసీ ఉద్యోగులు.. ప్రభుత్వ ఉద్యోగులు

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) ఉద్యోగులకు గుడ్ న్యూస్.. ఇకపై ఆర్టీసీ సంస్థ ఆధ్వర్యంలోని కార్మికులు ప్రభుత్వ ఉద్యోగులుగా మారనున్నారు. ఇప్పటికే తెలంగాణ అసెంబ్లీ ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా మార్చుతూ.. బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఆర్టీసీ బిల్లును గవర్నర్ తమిళి సైకి పంపించారు. నెల రోజులుగా ఈ బిల్లుపై సందిగ్ధత నెలకొంది. ఈ క్రమంలో ఆర్టీసీ బిల్లు అంశంపై న్యాయ పరిశీలన అనంతరం గవర్నర్ తమిళి సై సౌందరరాజన్ గుడ్ న్యూస్ చెప్పారు. టీఎస్ ఆర్టీసీ విలీనం బిల్లుకు గురువారం గవర్నర్ తమిళిసై ఆమోదం తెలిపారు. రాష్ట్రప్రభుత్వం బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టిన నెలరోజుల తర్వాత.. గవర్నర్ తమిళిసై ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా మార్చుతూ ప్రవేశపెట్టిన బిల్లుకు ఆమోదం తెలిపారు. గవర్నర్ న్యాయశాఖ పరిశీలన తర్వాత కొన్ని అంశాలపై తెలంగాణ ప్రభుత్వం వివరణ ఇచ్చింది. ప్రభుత్వ వివరణపై సంతృప్తి వ్యక్తంచేసిన గవర్నర్ తమిళిసై.. ప్రభుత్వ ఉద్యోగులుగా ఆర్టీసీ కార్మికులను గుర్తించే బిల్లుకు ఆమోదం తెలిపారు. ఈ మేరకు గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఆర్టీసీ కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు.

## లిక్కర్ స్కామ్ లో కవితకు నోటీసులు



**జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 14**

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసు దేశంతోపాటు తెలంగాణ రాజకీయాల్లో కలకలం రేపిన విషయం తెలిసిందే. మొదటనుంచి ఎన్నో మలుపులు తిరుగుతున్న లిక్కర్ స్కామ్ కేసు.. హైదరాబాద్‌కు చెందని వ్యాపారవేత్త అరుణ్ పిళ్లై అప్రూవర్‌గా మారడంతో మళ్లీ సెగలు పుట్టిస్తోంది. విచారణను వేగవంతం చేసిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవితకు మళ్లీ నోటీసులు జారీ చేసింది. శుక్రవారం విచారణకు హాజరుకావాలంటూ ఢిల్లీ లిక్కర్ కేసులో ఈడీ నోటీసులు జారీ చేసింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఎమ్మెల్సీ కవితకు వ్యాపారవేత్త అరుణ్ పిళ్లై బినామిగా ఈడీ అభియోగాలు మోపింది. ఈ మేరకు ఎఫ్ఐఆర్ కాపీలో కూడా ప్రస్తావించింది. ఇప్పటికే కవితను విచారించిన ఈడీ.. మిగతా 2 లో

## చంద్రబాబు పై నేరం రాజకీయ కక్ష



**జయభేరి, రాజమండ్రి, సెప్టెంబర్ 14**

అందరూ పొలిటికల్ గేమ్ ఆడితే రాష్ట్ర సర్వనాశనం అవుతుంది. ప్రతి వీధిలో ఘర్షణలు కనిపిస్తాయి. మా నాయకులు నిరసన తెలిపినందుకు హత్యానేరం మోపారు. చంద్రబాబుపై మోపిన నేరం కూడా రాజకీయ కక్ష. దీన్ని సంపూర్ణంగా ఖండిస్తున్నాం. ఇవాళ్టి భేటీ చాలా కీలకమైంది. దేశం బయటకు వెళ్లాలంటే ఈ నేరస్తుడు కోర్టు పరిమిషన్ మిగతా 2 లో



## పాతబస్తీలో గ్యాంగ్ వార్

**జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 14**

హైదరాబాద్ పాతబస్తీ గ్యాంగ్ వార్‌లకు, హత్యలకు అడ్డాగా మారిందని ఎప్పటినుంచో విమర్శలున్నాయి. పాతబస్తీ ప్రాంతాల్లో ఏదో ఓ నేరం వెలుగుచూస్తూనే ఉంటోంది. గత రాత్రి కూడా పాతబస్తీలో గ్యాంగ్ వార్ కలకలం రేపింది. ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. మృతి చెందిన వ్యక్తిని నజీర్ అహ్మద్ గా గుర్తించారు పోలీసులు. నజీర్ అహ్మద్.. రెండేళ్ల క్రితం జహీరాబాద్ లో విశాల్ షిండే అనే యువకుడి హత్య కేసులో ప్రధాన నిందితుడు. విశాల్ షిండే హత్య కేసులో నజీర్ అహ్మద్ సహా ఏడుగురిని పోలీసులు అరెస్టు చేశారు. తర్వాత జైలు నుంచి బయటకు వచ్చారు నజీర్ అహ్మద్. కంచన్‌బాగ్ పోలీసు స్టేషన్ పరిధిలోని హాఫీజ్ బాబా నగర్ లో నజీర్ అహ్మద్‌ను కొందరు దుండగులు హత్య చేశారు. ఈ హత్యకు పాతకక్షలే కారణం అని పోలీసులు అనుమానిస్తున్నారు. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉందని పోలీసు అధికారులు తెలిపారు. ఛత్రినాక పోలీసు స్టేషన్ పరిధిలోని ఉప్ గూడ శివాజీ నగర్ ప్రాంతానికి చెందిన విశాల్ షిండే అనే 22 ఏళ్ల యువకుడు సెప్టెంబర్ 2020, 29న మొదట అదృశ్యానికి గురై ఆ తర్వాత హత్యకు గురైన విషయం తెలిసిందే. విశాల్ షిండే కనిపించడం లేదని అతని తల్లి కల్పన పోలీసులకు ఫిర్యాదు చేయగా.. సెప్టెంబర్ 30, 2020వ తేదీన ఛత్రినాక పోలీసులు ఫిర్యాదు నమోదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులకు 2020 అక్టోబర్ 1వ తేదీన జహీరాబాద్ అడవుల్లో విశాల్ షిండే హత్యకు గురి అయినట్లు సమాచారం అందింది పోలీసులు జహీరాబాద్ ప్రాంతానికి చేరుకుని విశాల్ షిండే మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. విశాల్ షిండే మృతదేహాన్ని పోస్టు మార్టం కోసం జహీరాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ కేసులో నజీర్ అహ్మద్, జహీర్ సహా మరి కొందరిని పోలీసులు అరెస్టు చేశారు. పరారీలో ఉన్న మరికొందరి కోసం గాలింపు చేపట్టారు.28 ఏళ్ల నదీమ్ తాహే రియల్ ఎస్టేట్ వ్యాపారి. అయితే ఇతడు నిర్మల్ జిల్లా భైంసాకు చెందిన వాడు. సోదరి భర్త ఆరోగ్యం బాగాలేకపోవడంతో అతడి తల్లి దండ్రులు టోలిచౌక్ లోని వారి నివాసానికి వచ్చి ఉంటున్నారు. ఈక్రమంలోనే కొద్ది రోజుల క్రితం అతడి సోదరుడుతో పాటు నదీమ్ కూడా సోదరి ఇంటికి వచ్చారు. మంగళవారం రాత్రి టీ తాగేందుకు స్నేహితుడితో కలిసి బయటకు వెళ్లాడు. రాత్రి అవుతున్నా ఇంటికి రాకపోయే సరికి కుటుంబ సభ్యులు ఫోన్ చేశారు. ఫోన్ ఎత్తిన నదీమ్ తాహే.. ఓ దాబాలో భోజనం చేస్తున్నాను, త్వరగానే ఇంటికి వచ్చేస్తానని చెప్పాడు. అలా చెప్పి చాలా సమయం గడుస్తున్నా నదీమ్ ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు మరోసారి ఫోన్ చేశారు.

## అప్రూవర్లు సరే.. నిందితులసంగతేంటీ




**జయభేరి, హైదరాబాద్ , సెప్టెంబర్ 14**

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కీలక మలుపులు తిరుగుతోంది. వరుసగా ఒకరి తర్వాత ఒకరు అప్రూవర్లుగా మారుతున్నారు. ముఖ్యంగా సౌత్ లాబీలో సీబీఐ, ఈడీ గుర్తించిన నిందితుల్లో ఒక్క కల్వకుంట్ల కవిత తప్ప దాదాపుగా అందరూ అప్రూవర్లు అయ్యారు. అంటే.. ఒక్క కవిత మాత్రమే నిందితురాలిగా మిగిలారు. ఈ మొత్తం వ్యవహారంలో కవిత పూర్తిగా ఇబ్బందుల్లో పడబోతున్నారా లేకపోతే.. కీలకమైన మార్పులు ఏమైనా జరగబోతున్నాయా అన్నది తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశమవుతోంది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరుణ్ రామచంద్ర పిళ్లై కూడా అప్రూవర్ గా మారారు. ఈడీకి వాంగ్మూలం ఇచ్చారు. ఈయన కవిత తరపున బినామీగా వ్యవహరంచారని ఈడీ చెబుతోంది. ఆయన కూడా గతంలో తాను కవిత బినామీనేనని అంగీకరంచారు. తర్వాత తన వాంగ్మూలాన్ని వెనక్కి తీసుకుంటానన్నారు. మళ్లీ ఇప్పుడు పూర్తిగా మనసు మార్చుకుని అప్రూవర్ గా మారారు. కవిత మద్యం బినామీ వ్యాపారం మొత్తం పిళ్లై పేరు మీదుగా సాగిందని ఈడీ, సీబీఐ చెబుతున్నాయి. ఢిల్లీ లిక్కర్ స్కాంలో సౌత్ లాబీ పేరుతో ఉన్న గ్రూపులో ఈడీ, సీబీఐ ఉదహరించిన వారంతా అప్రూవర్లుగా మారారు. వ్యాపారం చేసినట్లుగా చెబుతున్న వైసీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి, ఆయన కుమారుడు మాగుంట రాఘవరెడ్డి, వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి అల్లుడి సోదరుడు శరత్ చంద్రారెడ్డి కూడా చాలా రోజుల పాటు జైల్లో ఉండి.. బెయిల్ తెచ్చుకుని అప్రూవర్లుగా మారారు. అప్రూవర్లుగా మారడం అంటే.. తాము స్కాం చేశామని అంగీరించి.. నిజాలు చెప్పడమే. ఎప్పుడు ఎక్కడ ఎలాంటి స్కాంకు పాల్పడ్డారో వారు చెబుతారు. దాని ప్రకారం ఇతర నిందితులు మునిగిపోతారు. ఇక్కడ ఒక్క కల్వకుంట్ల కవిత మాత్రమే అప్రూవర్ కాలేదు. కల్వకుంట్ల కవితను టార్గెట్ చేసుకుని ఈ అప్రూవర్ పిటిషన్లను అంగీకరిస్తూంటే మాత్రం.. తెలంగాణ ఎన్నికలకు ముందు సంచలన పరిణామాలు చోటు చేసుకునే అవకాశం ఉందన్న వాదన వినిపిస్తోంది. కానీ తర్వాత అరెస్టు లాంటివి.. తదుపరి విచారణలు లాంటివి ఏమీ చేయేలదు. మళ్లీ ఇప్పుడే కేసులో కదలిక వస్తోంది. ఎలాంటి పరిణామాలు జరిగినా రాజకీయంగా సంచలనం సృష్టించడం ఖాయమన్న వాదన వినిపిస్తోంది.

jayabheridaily.com

ప్రభాత జయభేరి

# ఆర్టీసీ ఉద్యోగులు.. ప్రభుత్వ ఉద్యోగులు

**జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 14**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) ఉద్యోగులకు గుడ్ న్యూస్.. ఇకపై ఆర్టీసీ సంస్థ ఆధ్వర్యంలోని కార్మికులు ప్రభుత్వ ఉద్యోగులుగా మారనున్నారు. ఇప్పటికే తెలంగాణ అసెంబ్లీ ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా మార్చుతూ.. బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఆర్టీసీ బిల్లును గవర్నర్ తమిళిసైకి పంపించారు. నెల రోజులుగా ఈ బిల్లుపై సందిగ్ధత నెలకొంది. ఈ క్రమంలో ఆర్టీసీ బిల్లు అంశంపై న్యాయ పరిశీలన అనంతరం గవర్నర్ తమిళి సై సౌందర రాజన్ గుడ్ న్యూస్ చెప్పారు. టీఎస్ ఆర్టీసీ విలీనం బిల్లుకు గురువారం గవర్నర్ తమిళిసై ఆమోదం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టిన నెలరోజుల తర్వాత.. గవర్నర్ తమిళిసై ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా మార్చుతూ ప్రవేశపెట్టిన బిల్లుకు ఆమోదం తెలిపారు. గవర్నర్ న్యాయశాఖ పరిశీలన తర్వాత కొన్ని అంశాలపై తెలంగాణ ప్రభుత్వం వివరణ ఇచ్చింది. ప్రభుత్వ వివరణపై సంతృప్తివ్యక్తంచేసిన గవర్నర్ తమిళిసై.. ప్రభుత్వ ఉద్యోగులుగా ఆర్టీసీ కార్మికులను గుర్తించే బిల్లుకు ఆమోదం తెలిపారు. ఈ మేరకు గవర్నర్ తమిళిసై సౌంద రారాజన్ ఆర్టీసీ కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులుగా ఆర్టీసీ కార్మికులు మారనున్న నేపథ్యంలో ఆర్టీసీ ఉద్యోగులకు గవర్నర్ అభినందనలు తెలిపారు.కాగా.. ఆగస్టు 06వ తేదీన తెలంగాణలో ఆర్టీసీ ఉద్యోగుల వీలిన బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది.




ఆర్టీసీ కార్మికుల బాధలను, సంస్థను పరిగణలోకి తీసుకుని.. ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని నిర్ణయం తీసుకున్నామని సీఎం కేసీఆర్ వెల్లడించారు. ఆర్టీసీ బిల్లు అసెంబ్లీ పెట్టే సమయంలో కూడా నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఇది బేసిక్‌గా ఆర్థిక శాఖకు సంబంధించిన బిల్లు కావడంతో సభలో పెట్టక ముందు గవర్నర్ అనుమతి తీసుకోవాల్సి ఉంది. ఈ టైంలో బిల్లులో అనేక అనుమానాలు ఉన్నాయని చెప్పి అనుమతి ఇచ్చేందుకు గవర్నర్ అంగీకరించలేదు. సభ ఆఖరి రోజు కూడా ఆమోదం లభించదేమో అని గ్రహించిన ఆర్టీసీ సిబ్బంది రాజ్‌భవన్ వద్ద ధర్నాకు దిగారు. ఆర్టీసీ కార్మిక సంఘాలను పిలిచిన గవర్నర్ తనకు ఉన్న అనుమానులు వారికి వివరించారు. వాటిపై స్పందించిన ప్రభుత్వం ఫైనల్ కాపీలో అన్నింటికీ పరిష్కారం లభిస్తుందని చెప్పడంతో వివాదం సద్దుమణిగింది. చివరకు ఆఖరి నిమిషంలో సభ ముందుకు ఆర్టీసీ విలీనం బిల్లు వచ్చింది. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం కేసీఆర్... గవర్నర్ తమిళిసై తెలిసీ తెలియక వివాదం చేశారని అన్నారు. ఆర్టీసీ ఆస్తులపై కన్నేశామని కొందరు ఆరోపణలు చేశారని, కానీ తాము ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేశామన్నారు. ఆర్టీసీ ఉద్యోగులకు మంచి పీఆర్సీ ఇస్తామన్నారు. త్వరలో ఆర్టీసీ సేవలు విస్తరిస్తామని, యువ ఐఏఎస్‌లను నియమించి మరింతగా అభివృద్ధి చేస్తామని చెప్పారుఏ పని చేసినా కూడా ప్రభుత్వానికి బాధ్యత ఉంటుందని ఆర్టీసీ సంస్థను గాడిలో పెడతామని కేసీఆర్ అప్పట్లో ప్రకటించారు. ఇదిలాఉంటే.. ఆర్టీసీ విలీనం బిల్లును రాష్ట్ర రోడ్డు రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టారు. ఈ బిల్లుకు సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ క్రమంలో మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. ఆర్టీసీ కార్పొరేషన్ ఆస్తులు యధాతథంగా ఉంటాయని తెలిపారు. అలాగే ఆర్టీసీ కార్మికుల బకాయిలను కూడా చెల్లిస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వ ఉద్యోగులకు వర్తిస్తున్నటువంటి పీఆర్సీ ఇకనుంచి ఆర్టీసీ ఉద్యోగులకు కూడా వర్తిస్తుందని ప్రభుత్వం వెల్లడించింది. కాగా.. ఆర్టీసీ బిల్లుకు గవర్నర్ ఆమోదం తెలపడం పట్ల ఆర్టీసీ కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎట్టకేలకు గవర్నర్ ఆర్టీసీ విలీనం బిల్లుకు ఆమోదం తెలపడంతో దీనిపై ఇన్ని రోజులుగా నెలకొన్న సందిగ్ధత తొలగిపోయింది.

---

▶▶ మొదటిపేజీ తరువాయి

## తగ్గుదలలోనే బంగారం

మరింత పెంచేందుకు దోహదపడుతుంది. అందుకే ఈ సమయాల్లో గోల్డ్‌కు విపరీతమైన డిమాండ్ ఉంటుంది. రేట్లు కూడా అలాగే ఉంటాయని అనుకుంటాం. అయితే ఈ శ్రావణ మాసం ఆఖరి రోజుల్లో బంగారం ధర భారీగా దిగొస్తుంది. గత 10 రోజుల్లో చూస్తే గోల్డ్ రేటు కేవలం రెండు రోజుల్లో మాత్రమే పెరిగింది. ఇక ఏకంగా 6 రోజులు పడిపోగా.. ఇవాళ మాత్రం కుప్పకూలింది. దీంతో కొనేవారికి ఇప్పుడు మంచి సమయం అని అంటున్నారు నిపుణులు.ఇంటర్నేషనల్ మార్కెట్‌లో బంగారం ధర పడుతూనే ఉంది. అంతర్జాతీయంగా బలహీన సంకేతాలు దీనికి కారణం అని చెప్పొచ్చు. ప్రస్తుతం స్పాట్ గోల్డ్ రేటు ఔన్సుకు 1910 డాలర్లకు దిగొచ్చింది. ఇదే సమయంలో స్పాట్ సిల్వర్ రేటు కూడా 23 డాలర్ల దిగువకు చేరింది. మరోవైపు రూపాయి మారకం విలువ మళ్లీ పతనమైంది. ప్రస్తుతం డాలర్‌తో పోలిస్తే రూ.83 వద్ద ట్రేడవుతోంది. దేశీయంగా హైదరాబాద్ మార్కెట్లో చూస్తే పసిడి రేట్లు భారీగా పతనం అయ్యాయి. ఇక్కడ 22 క్యారెట్స్ గోల్డ్ రేటు ఏకంగా రూ. 340 పడిపోయి 10 గ్రాములకు రూ.54,500 మార్కుకు చేరింది. కిందటి రోజు ఇది స్థిరంగా ఉండేది. 5 రోజులుగా వరుసగా పడిపోయింది. గత 10 సెషన్లలో రెండు రోజుల్లోనే పెరిగింది. సెప్టెంబర్ 4న రూ. 55,300గా ఉన్న రేటు ఇవాళ రూ.54,500కి చేరిందంటే.. రూ. 800 తగ్గింది.ఇక హైదరాబాద్ మార్కెట్లో 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర మరింత భారీగా పడిపోయింది. ఇది 10 గ్రాములపై రూ.380 పడిపోగా.. రూ. 59,450 మార్కును తాకింది. ఇది కూడా వరుసగా పడిపోతుండటం గమనార్హం. సెప్టెంబర్ 4వ తేదీ నుంచి చూస్తే రూ.770 వరకు పసిడి రేటు తగ్గడం గమనార్హం. దీంతో ఇది కూడా అందుబాటు ధరలోకి వచ్చిందని చెప్పొచ్చు.దేశ రాజధాని దిల్లీలో కూడా బంగారం ధర తగ్గుతూనే ఉంది. ఇక్కడ 22 క్యారెట్ల పుత్తడి రేటు తాజాగా రూ.340 పడిపోగా 10 గ్రాములకు రూ.54,650 వద్ద కొనసాగుతోంది. మరోవైపు 24 క్యారెట్ల బంగారం ధర రూ. 390 దిగిరాగా.. 10 గ్రాములపై రూ.59,600 మార్కు వద్ద ట్రేడవుతోంది. ఇక్కడ కూడా గత 10 రోజుల్లో చూస్తే బంగారం ధర 6 రోజులు పడిపోతూనే ఉంది. బంగారం ధరల బాటలోనే వెండి రేట్లు కూడా పతనం అవుతున్నాయి. ప్రస్తుతం దిల్లీ మార్కెట్‌లో కిలోపై రూ.1000 తగ్గి రూ. 73,500 మార్కు వద్ద కొనసాగుతోంది. క్రితం రెండు రోజుల్లో 1000 పెరిగినా ఇప్పుడు ఒక్కరోజులోనే పడిపోయింది. ఈ నెలలో సుమారు రూ. 4వేల వరకు వెండి రేటు తగ్గింది. హైదరాబాద్ మార్కెట్లో కూడా వెండి ధర రూ.1000 తగ్గి ప్రస్తుతం కిలోకు రూ. 77 వేల మార్కు వద్ద కొనసాగుతోంది.యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వ్యాఖ్యల ఆధారంగా బంగారం, వెండి ధరల్లో పెరుగుదల, తగ్గుదల కనిపిస్తుంటుంది. సాధారణంగా ఫెడ్ వడ్డీ రేట్లు పెంచిన సమయంలో డాలర్, ట్రెజరీ ఈల్డ్స్ పుంజుకొని.. బంగారం ధర పతనం అవుతుంటుంది. ఈసారి కూడా ఫెడ్ వడ్డీ రేట్ల విషయంలో కఠినంగా ఉండొచ్చన్న సంకేతాల నేపథ్యంలో బంగారం ధర ఇప్పుడు దిగొస్తుందని నిపుణులు చెబుతున్నారు.పసిడి, వెండి రేట్లు ప్రాంతాలను బట్టి మారుతుంటాయని చెప్పొచ్చు. స్థానికంగా ఉండే పన్ను రేట్లను బట్టి ధరల్లో వ్యత్యాసాలు ఉంటాయి. ఈ కారణంతో బంగారం ధర హైదరాబాద్ మార్కెట్లో.. దిల్లీ మార్కెట్‌తో పోలిస్తే కాస్త తక్కువగా ఉంటుంది. అదే వెండి రేట్లను గమనిస్తే దిల్లీలో చాలా తక్కువకు లభిస్తుంది. హైదరాబాద్, దిల్లీల్లో ఈ రేట్లు చూస్తే దాదాపు రూ. 4 వేల తేడా కనిపిస్తుంది.

---

## లిక్కర్ స్కామ్ లో నోటీసులు

మరోసారి విచారణకు రావాలంటూ నోటీసులు ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. అయితే, అరుణ్ పిళ్లై అప్రూవర్ గా మారి వాంగ్మూలం ఇచ్చిన నేపథ్యంలో కీలక ఆధారాలు సేకరించేందుకు కవితకు నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. అయితే, దీనిపై కవిత స్పందించాల్సి ఉంది. విచారణకు హాజరవుతారా.?? లేదా..? అనేది కూడా తెలియాల్సి ఉంది. ఇక కవిత ఆడిటర్ గా పని చేసిన బుచ్చిబాబు కూడా అప్రూవర్ అయ్యారని చెబుతున్నారు. ఆయన దగ్గర నుంచి ఇటీవల స్టేట్‌మెంట్లు కూడా మళ్లీ తీసుకున్నారు. ఇక సౌత్ లాబీలో మిగిలింది కవిత మాత్రమే. ఇప్పుడు విచారణకు పిలవడంతో ఎలాంటి పరిణామాలు ఉంటాయన్న చర్చ జరుగుతోంది. అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలో 2021, 2022లో రూపొందించిన ప్రభుత్వ ఎక్సైజ్ పాలసీపై ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా జూలైలో సీబీఐ విచారణకు సిఫార్సు చేశారు. గతేడాది నవంబర్ 17న అమలులోకి వచ్చిన ఈ విధానంలో భాగంగా నగరాన్ని 32 జోన్‌లుగా విభజించి 849 షాపులకు సంబంధించి ప్రైవేట్ బిడ్డర్లకు రిటైల్ లైసెన్సులు ఇచ్చారు. ఈ విధానాన్ని బీజేపీ, కాంగ్రెస్‌లు వ్యతిరేకిస్తూ ఎల్‌జీకి ఫిర్యాదు చేశాయి. ఎల్‌జీ ఆదేశంతో మొదట సీబీఐ.. సీబీఐ కేసుల ఆధారంగా ఈడీ రంగంలోకి దిగాయి. వరుసగా అరెస్టులు చేశాయి. అరబిందో శరత్ చంద్రారెడ్డి, మాగుంట శ్రీనివాసులరెడ్డి, మాగుంట రాఘవరెడ్డి, అరుణ్ రామచంద్ర పిళ్లైను బినామీగా పెట్టుకుని కవిత ఢిల్లీలో మద్యం వ్యాపారం చేసినట్లుగా గుర్తించి కేసులు నమోదు చేసింది. విచారణ జరిపి దాఖలు చేసిన చార్జిషీట్‌లో కవిత బినామీ ఆస్తుల వివరాలనూ వెల్లడించింది.

ఢిల్లీలో మద్యం వ్యాపారంలో సాధించిన లాభాలతో హైదరాబాద్‌లో కవిత భూములు కొనుగోలు చేశారని, ఇందులో సౌత్‌గ్రూపుదే కీలక పాత్ర అని ఈడీ కోర్టుకు తెలిపింది. భూముల కొనుగోలు వ్యవహారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత భర్త అనిల్‌కుమార్ ప్రమేయం ఉందని తెలిపింది. గౌతమ్ మల్హోత్రా, అమన్‌దీప్, మాగుంట రాఘవ, అరుణ్ పిళ్లై వాంగ్మూలాల ఆధారంగా రెండు చార్జిషీట్లను దాఖలు చేసింది. ఆప్ నేతలకు సౌత్‌గ్రూపు రూ.100 కోట్లు హవాలా రూపంలో ముడుపులిచ్చింది. తద్వారా మద్యం విధానం తమకు అనుకూలంగా ఉండేలా చూసుకుంది. తర్వాత అందర్నీ అంటే కవిత తరపున వ్యవహారాలు చక్క బెట్టినట్లుగా భావిస్తున్న అరుణ్ పిళ్లై, అభిషేక్ , బుచ్చిబాబు వంటి వారి వాంగ్మూలాలతో కవిత నేరం చేసినట్లుగా ఈడీ లెక్కలేసింది. వారందరూ దాదాపుగా అప్రూవర్లు అయ్యారు.

---

## చంద్రబాబు పై నేరం రాజకీయ కక్ష

తీసుకోవాలి. ఆయన అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాజ్యాంగ ఉల్లంఘనలు చేస్తున్నారు. దేశ చట్టాలను కూడా ఖాతరు చేయడం లేదు. అందర్నీ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. వాలంటీర్‌తో డేటా చౌర్యం చేస్తూ చట్టాలు ఉల్లంఘిస్తున్న వ్యక్తి ఇలాంటి ఆరోపణలు చేస్తుంటే ఆశ్చర్యంగా ఉంటుంది. పోనీ రాష్ట్రంలో అభివృద్ధి మైనా ఉందా.. ఇచ్చిన హామీలు ఏమైనా నలిబెట్టుకున్నారు. సీపీఎస్ రద్దు చేస్తానన్న వ్యక్తి చేశాడా. లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న వ్యక్తి ఉద్యోగాలు ఇచ్చారా. లిక్కర్‌లో అడ్డగోలుగా దోస్తున్నారు. లా అండ్ ఆర్డర్ పరిస్థితి కూడా బాగాలేదు. ప్రజాస్వామ్యంలో ఒక అభిప్రాయం చెప్తే దాన్ని ప్రతిఘటించకూడదంటే ఎలా... నా లాంటి వాడిని రాష్ట్ర సరిహద్దుల్లో ఆపేస్తామంటే ఎలా... రోడ్డుపై తిరగకూడదు.. ఎవరూ చేతులు చూపకూడదు.. బండిలో ఉండి బయటకు రాకూడదు అంటే ఎలా.. బ్యాంకులో సిబ్బంది చేసిన తప్పునకు బ్యాంకు మేనేజర్‌ని తప్పుబడుతామా? ప్రతి విషయాన్ని సీఎంకి లిక్ చేస్తామా. గతంలో దీన్ని గుజరాత్ లాంటి రాష్ట్రంలో కూడా అమలు చేశారు. సైబరాబాద్ సంపూర్ణమైన సిటీ నిర్మించిన వ్యక్తికి 300 కోట్ల రూపాయల స్కామ్‌ను చుట్టి ఇలా జైల్లో పెట్టడం బాధకలిగించింది. తీవ్రమైన నేరాలు ఎదుర్కొంటున్న వ్యక్తి ఇతరులపై నేరాలు మోపుతూ జైల్లో పెడుతున్నారు. నేను తీసుకునే నిర్ణయాలు చాలా మందికి బాధ కలిగిస్తాయి. 2014లో కూడా ఇలాంటివి విన్నాను. దేశానికి బలమైన నాయకుడు కావాలనే ఉద్దేశంతోనే మోదీకి అప్పట్లో మద్దతు తెలిపాను. 2019లో పాలసీ విధానంతోనే చంద్రబాబుతో విభేదించాను. నేను ఓ నిర్ణయం తీసుకుంటే వెనక్కి తిరిగి చూడను.

**టీడీపీ, జనసేన పొత్తు**

రాజమండ్రి సెంట్రల్ జైలు సాక్షిగా టీడీపీ, జనసేన పొత్తు పొడిచింది. జైలు బయట జనసేన అధినేత పవన్ కల్యాణ్.. పొత్తును కన్ఫామ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన కలిసి పోటీ చేస్తాయని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తాము కలిసి వెళ్తేనే వైసీపీ దౌర్జన్యాలను ఎదుర్కోగలమని చెప్పారు. విడివిడిగా పోటీ చేస్తే ఎదుర్కోలేమని చెప్పుకొచ్చారు. వైసీపీని సమష్టిగా ఎదుర్కోవాల్సిన సమయం ఆసన్నమైంది. తాము అధికారంలోకి వచ్చాక.. వైసీపీకి మద్దతిచ్చే ఏ ఒక్కరినీ వదిలే ప్రసక్తే లేదని జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ మండిపడ్డారు. ఇది వైసీపీ నేతలు, కార్యకర్తలు గుర్తు పెట్టుకోవాలని ఫైర్ అయ్యారు.2024లో ఎన్నికల్లో జనసేన, టీడీపీ కలిసే వెళ్తాయి. తమతో కలిసొచ్చే పార్టీలను కూడా కలుపుకుని పోటీ చేస్తామని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలనివ్వనని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు బాగోవాలన్నది తన ఆకాంక్ష అని చెప్పిన పవన్.. అందుకు తగ్గట్టుగా జనసేనటీడీపీ కలిసి పని చేస్తాయన్నారు. చంద్రబాబుపై బీజేపీ కుట్ర ఉంటుంది అని తాను నమ్మట్లేదని పవన్ క్లారిటీ ఇచ్చారు. జగన్‌కు మిగిలింది ఇక 6 నెలలే అని.. ఆయన యుద్ధం కోరుకుంటే.. దానికి తాము సిద్ధంగా ఉన్నామని పవన్ తెలిపారు. తన కోనసీమ పర్యటన సమయంలో సీఎం జగన్ 2 వేల మంది క్రిమినల్‌స్‌ను దింపారని.. ఇంటిలిజెన్స్ అప్రమత్తంతో అలెర్ట్ అయ్యాయని పవన్ కళ్యాణ్ షాకింగ్ కామెంట్స్ చేశారు. ఆంధ్రప్రదేశ్ బాగుండాలన్నది తన ఆకాంక్ష అని చెప్పిన పవన్.. రాజకీయాల్లో పట్టు విడుపు ఉంటుందని.. అది రాజశేఖర్ రెడ్డిలో ఉందని చెప్పుకొచ్చారు.టీడీపీజనసేన కలిసి పని చేస్తాయని వెల్లడించారు. తమతో బీజేపీ కూడా కలిసి ముందుకు వస్తుందని పవన్ ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలోనే టీడీపీజనసేన ఉమ్మడి కార్యాచరణను ప్రకటిస్తామని పవన్ చెప్పారు. ఇవాళే ఈ పొత్తు నిర్ణయం తీసుకున్నానని.. చంద్రబాబుతో ములాఖత్ ఏపీ రాజకీయాల్లో చాలా కీలకమైనదని పవన్ కళ్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాగా, లోకేష్, బాలకృష్ణ పక్కన నిల్చుని రాజకీయంగా మాట్లాడాల్సిన సందర్భం వస్తుందని తాను ఎప్పుడూ అనుకోలేదని చెప్పుకొచ్చారు. కానీ ఈ అవకాశాన్ని వైసీపీ, సీఎం జగనే కల్పించారంటూ పవన్ సెన్సేషనల్ కామెంట్స్ చేశారు.

**40 నిమిషాలు ములాఖత్**

జనసేన అధినేత పవన్ కల్యాణ్ రాజమండ్రి సెంట్రల్ జైలుకు వెళ్లారు.. చంద్రబాబును కలిసేందుకు జైలు లోపలికి వెళ్లారు.. అప్పటికే క్యాంపు ఆఫీసు నుంచి అక్కడికి వచ్చిన బాలకృష్ణ, లోకేష్...పవన్ కంటే ముందే జైల్లోకి వెళ్లారు..ముగ్గురూ చంద్రబాబుతో ములాఖత్‌లో ఉన్నారు. భవిష్యత్ కార్యాచరణపై ఆ నలుగురు చర్చించారు. దాదాపు 40 నిమిషాలు వీళ్లు చంద్రబాబుతో ములాఖత్‌లో ఉన్నారు. దీంతో రాజమండ్రి సెంట్రల్ జైలు దగ్గర కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు పోలీసులు. చంద్రబాబును కలిసిన తర్వాత..ముగ్గురు ప్రత్యేకంగా సమావేశమై..భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. రాజమండ్రిలో పవన్ ఫ్యాన్స్ అత్యుత్సాహం ప్రదర్శించారు. మధురపూడి గెస్ట్ హౌస్‌లో ఉన్న పవన్‌ని చూసేందుకు ఫ్యాన్స్ ఎగబడ్డారు..యువకులు కాంపౌండ్ వాల్ ఎక్కి ప్రమాదకరంగా నిల్చున్నారు. తొక్కిసలాట జరగడంతో..పవన్‌ను చూసేందుకు వచ్చిన మహిళలు ఇబ్బందులు పడ్డారు.

---

## రానున్న గణేష్ నవరాత్రులపై అధికారులతో సమీక్ష సమావేశం



**జయభేరి, తార్నాక :**

రాబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాలలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించడమైనది. తార్నాకలోని క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి.. గణేష్ మండపాల వద్ద తగిన ఏర్పాట్లు చేయాలని, రహదారుల మీద చెట్ల కొమ్మలు తొలగించాలని రోడ్ల గుంతలను మరమ్మతులు చేయాలని మండపాల వద్ద శానిటేషన్ పనులను మరియు డ్రైనేజ్ సమస్యలు తలెత్తకుండా చూడాలని, విద్యుత్ శాఖ అధికారులు మండపాల వద్ద ఎటువంటి ప్రమాదం జరగకుండా తగ్గిన జాగ్రత్తలు తీసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని, జిహెచ్ఎంసి పరిధిలో ఏర్పాటు చేసిన తాత్కాలిక కొలనులలో గణేష్ ప్రతిమలను నిమజ్జనం చేసే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని నిమర్జనానికి వచ్చే భక్తులకు తగిన ఏర్పాట్లు చేయాలని ఎప్పటికప్పుడు నిమర్జనం వ్యర్థాలను తొలగిస్తూ సానిటేషన్ చేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది.

---



**ఉప్పల్ నియోజకవర్గం నుండి BRS ప్రతిపాదిత ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మా నా క్యాంపు కార్యాలయాన్ని స్వయంగా సందర్శించి పుష్పగుచ్ఛం అందించారు. నేను అభ్యర్థిత్వానికి పూర్తి సహకారం & మద్దతు అందిస్తానని హామీ ఇచ్చాను. మోతె శోభన్ రెడ్డి BRS. ఉప్పల్, హైదరాబాద్ కేసీఆర్ రామ్ కల్వకుంట్ల కల్వకుంట్ల కవిత తలసాని శ్రీనివాస్ యాదవ్ బీఆర్ఎస్ పార్టీ**

**- జయభేరి, తార్నాక**

---

## మట్టి గణపతులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం




**జయభేరి, తార్నాక :**

ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులు మట్టి గణపతులను ఏర్పాటు చేసుకొని పర్యావరణ పరిరక్షణకు పాటు పడదాం. తార్నాక లోని నా క్యాంప్ కార్యాలయం వద్ద మట్టి గణపతి ప్రతిమలను బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డి తో కలిసి డివిజన్ ప్రజలకు పంపిణీ చేయడం జరిగింది. జిహెచ్ఎంసి పరిధిలో జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ప్రతి జూన్లో ఉచితంగా విగ్రహాలను పంపిణీకి ఏర్పాటు చేయడం జరుగుతుంది. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల ఏర్పాటుతో జల కాలుష్యం పెరిగి పర్యావరణానికి హాని కలుగుతుంది కాబట్టి ప్రతి ఒక్కరూ మట్టి గణనాధులను ఏర్పాటు చేసుకొని పూజలు నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

---



## మేడిపల్లి సిఐ కి శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ కొడే పోచయ్య

**జయభేరి, మేడిపల్లి :**

మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో పదవి బాధ్యతలు చేపట్టిన సీఐ సైదులు కు శుభాకాంక్షలు తెలిపిన పీర్జాదిగూడ 20వ డివిజన్ కార్పొరేటర్ కొడే పోచయ్య. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

---



## డైమండ్ హిల్స్ కాలనీ అభివృద్ధి కి పాటుపడుతా

***ఉప్పల్ నియోజకవర్గ BRS పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి***

మీర్ పేట్ HB కాలనీ డివిజన్ డైమండ్ హిల్స్ కాలనీ అభివృద్ధి కి పాటుపడుతా అని ఉప్పల్ నియోజకవర్గ BRS పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. రిక్రీషన్ జోన్ నుండి రెసిడెన్షియల్ జోన్ గా మార్చిన సందర్భంగా బాణాసంచా కాల్చిన అనంతరం భారత్ ఫంక్షన్ హాల్ లో యేర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...అనేక సంవత్సరాలుగా రెసిడెన్షియల్ జోన్ లేక ఇబ్బంది పడుతున్నారు అని ఆ కల నెరవేరింది అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ HB కాలనీ కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ డివిజన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి , కాలనీ ప్రెసిడెంటు శ్రీనివాస్ రెడ్డి, డైమండ్ హిల్స్ కాలనీ ప్రెసిడెంట్ మల్లారెడ్డి,ప్రధాన కార్యదర్శి ఈక్వల్, అరీఫ్,ప్రభాకర్ రెడ్డి, నసీరుద్దీన్, తైర్ భాయ్,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

---

## కష్టపడి పనిచేస్తేనే ఆర్టీసీకి ఉజ్వాల భవిష్యత్తు


***ఆర్టీసీ గ్రేటర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి వెంకటేశ్వర్లు***



**జయభేరి, ఉప్పల్ :**

ప్రతి ఉద్యోగి కష్టపడి పనిచేసినప్పుడే ఆర్టీసీ సంస్థకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆర్టీసీ గ్రేటర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి. వెంకటేశ్వర్లు తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోను బుధవారం రాత్రి ఆకస్మిక తనిఖీ నిర్వహించి బస్సుల పరిశుభ్రత, వాషింగ్, స్వీపింగ్ పనితీరును పరిశీలించారు. ఆర్టీసీ ప్రగతి బాటలో పయనించాలంటే ప్రతి ఉద్యోగి ప్రయాణికుల మన్ననలను పొందాలని సూచించారు. డిపో నుండి బస్సు బయలుదేరే ముందు పరిశుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని, బయటకు వెళ్లిన తర్వాత ప్రయాణికులను మర్యాదతో ఆహ్వానించి నిర్ణీత సమయంలో గమ్యం చేరేలా విధులు నిర్వర్తించాలని ఆయన తెలిపారు. ఆర్టీసీ మనుగడ కార్మికుల ఉజ్వల భవిష్యత్తు చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి, ఎండి సజ్జనారు ల వల్లనే సాధ్యమైందని చెప్పారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయటం వల్ల ఉద్యోగులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలకు పరిష్కారం లభించనుందని చెప్పారు. అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పనిచేయటం వల్ల సంస్థను అభివృద్ధి చేయటం, ఆదాయాన్ని తీసుకురావడం సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా టార్గెట్ కు మించి అత్యధిక ఆదాయం తీసుకొచ్చిన కృష్ణ అనే కండక్టర్ కు నగదు బహుమతిని అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ కే. కవిత, అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) ఆనందరావు, అసిస్టెంట్ మేనేజర్ (మెకానికల్) సాయి సుబ్రహ్మణ్యం, డిప్యూటీ సూపరిండెంట్ (పర్సనల్) సత్యన్, డిప్యూటీ సూపరిండెంట్ సూపర్డెంట్( ఫైనాన్స్) అశోక్ కుమార్, సిబ్బంది కుబేరుడు, వేణుగోపాల్, సాయికిరణ్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

---



**ఉప్పల్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు, బీఆర్ఎస్ నాయకులు మాస శేఖర్ నేతృత్వంలో గురువారం చిల్కానగర్ డివిజన్లోని పలు ప్రాంతాల్లో 5లక్షల ఉచిత ఇన్సూరెన్స్ ఎన్రోల్మెంట్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్యామ్ అవినాష్ యాదవ్ కట్ట వీరారెడ్డి రఫిక్ బాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.**

**- జయభేరి, ఉప్పల్**

jayabheridaily.com
ప్రభాత
జయభేరి



# హైదరాబాద్ నగర్ మేయర్ ను కలిసిన బిఎల్ఆర్

**జయభేరి, ఉప్పల్ :**

హైదరాబాద్ నగర్ మేయర్ గద్వాల విజయలక్ష్మి ని GHMC కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిసిన ఉప్పల్ నియోజకవర్గ BRS పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి. నియోజకవర్గ అభివృద్ధికి అన్నీ విధాలుగా కృషి చేస్తా అని ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గ పనులు జరగాలని జెర్సీ కి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో BRS రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ MBC చైర్మెన్ తాడూరి శ్రీనివాస్, కార్పొరేటర్లు శాంతి సాయి జేన్ శేఖర్, బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గంధం జ్యోష్ణ నాగేశ్వర్ రావు, BRS రాష్ట్ర నాయకులు సాయి జేన్ శేఖర్, నాగేశ్వర్ రావు, బన్నాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.








## వంశరాజుల సంక్షేమానికి కృషి చేస్తా

**జయభేరి, ఉప్పల్ :**

వంశ రాజుల సంక్షేమానికి కృషి చేస్తా అని ఉప్పల్ నియోజకవర్గ BRS పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. రామంతాపూర్ వంశ రాజ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా కృషి చేస్తా అని అన్నారు. ఈ కార్యక్రమంలో BRS రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు, వంశ రాజ్ ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వంశ రాజ్ మల్లేశ్, రామంతపూర్ వంశ రాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చిటికల కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి పాయసం గోపాల్, సభ్యులు బాలస్వామి, తిరుపతయ్య, నరసింహ, కృష్ణ వెంకటయ్య, చందు, శ్రీనివాస్, ముత్తయ్య, కాశయ్య, రేనయ్య తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ భవన్ లో టిపిసిసి ఛార్జ్ షీట్ కమిటీ సమావేశం



**జయభేరి, హైదరాబాద్ :**

తోడు దొంగలైన ప్రస్తుత బిజేపి, బిఆర్ యస్ ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై, రాష్ట్రంలో నెలకొన్న సమస్యలపై, ప్రజాధనం దోపిడీపై, ప్రభుత్వ భూముల అమ్మకాలపై, అభివృద్ధి, సంక్షేమం పేరిట జరుగుతున్న దోపిడీపై, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న దోపిడీకి కేంద్రం, కేంద్ర ప్రజాకంటక పాలనకు రాష్ట్రం నిస్సిగ్గుగా సహకరించుకుంటున్న ఈ తోడు దొంగలపై ప్రజాకోర్టు లో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను దోషులుగా నిలబెట్టేందుకు అఖిల భారత కాంగ్రెస్ జాతీయ కమిటీ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ లోని సీనియర్ నాయకులతో" ఛార్జ్ షీట్ కమిటీ" ని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ లు అయిన ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమార్, మాజీ శాసన మండలి సభ్యులు రాములు నాయక్, అధ్యక్షతన గాంధీ భవన్ లో సమావేశమై ఛార్జ్ షీట్ లో పొందుపరచాల్సిన అంశాలు, విధి విధానాలపై సమగ్ర చర్చ జరిపింది. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు అయిన టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి హాజరై తన అభిప్రాయాలను వివరించారు.



## మృతురాలి కుటుంబానికి బిఎల్ఆర్ ఆర్థిక సహాయం

**జయభేరి, ఉప్పల్ :**

మల్లాపూర్ డివిజన్ అశోక్ నగర్ కి చెందిన సుశీల మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న ఉప్పల్ నియోజకవర్గ BRS పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు 10,000/ రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బండారి లక్ష్మారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బండారి లక్ష్మారెడ్డి అనేక సేవా,సామజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లలిత, లక్ష్మీ, రాణి, జ్యోతి, బేబీ దేవి, ఇందు దేవి, బీమా దేవి, పూనం దేవి తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్ నగర్ కమిషనర్ రోనాల్డ్ రాస్ IAS ని మర్యాద పూర్వకంగా కలిసిన ఉప్పల్ నియోజకవర్గ BRS పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి.

- జయభేరి, కాప్రా

# ప్రశాంత వాతావరణంలో గణేశ్ పండుగను జరుపుకోవాలి

### ఉప్పల్ నియోజకవర్గ BRS పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి




**జయభేరి, ఉప్పల్ :**


ప్రశాంత వాతావరణంలో గణేశ్ పండుగను జరుపుకోవాలి అని ఉప్పల్ నియోజకవర్గ BRS పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మండప నిర్వాహకుల అవగాహన సమావేశానికి హాజరైన ఉప్పల్ నియోజకవర్గ BRS పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మా రెడ్డి. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... ఉప్పల్ లో 20 యేండ్ల నుండి గణేశ్ ఉత్సవాలు జరుపుకోవడం నిజంగా హర్షణీయం అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన గణేశ్ ఉత్సవ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆకుల మహేందర్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కమిడియన్ రఘు బాబు, ఎసిపి నరేశ్ రెడ్డి, CI గోవింద్ రెడ్డి, SI శంకర్, నూతన కమిటీ అధ్యక్షుడు ప్రదీప్ రెడ్డి, అన్న బాలకృష్ణ, నిరంజన్ చారి, వివిధ సంఘాల ప్రెసిడెంట్స్, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బాక్స్ డ్రైన్ పనులను పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ బన్నాల

**జయభేరి, ఉప్పల్ :**

చిల్కానగర్ డివిజన్లోని బ్యాంక్ కాలనీలో ఒక కోటి 20 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న బాక్స్ డ్రైన్ పనులను పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్. కార్పొరేటర్ మాట్లాడుతూ బ్యాంక్ కాలనీ నుండి జహీర్ నగర్ వరకు ఒక కోటి 20 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న బాక్స్ డ్రైన్ ద్వారా బీరప్ప గడ్డ, సర్వే ఆఫ్ ఇండియా నుంచి వచ్చే వర్షం నీటి నుండి ఉపసమానం కలుగుతుందని అదేవిధంగా కాంట్రాక్టర్ పనులు చేపడుతున్న సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా అధికారులు దగ్గరుండి పనులను పర్యవేక్షించాలని ఆదేశించడం జరిగింది. పనులు జరిగే సమయంలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని కోరడం జరిగింది. కార్యక్రమంలో AE రాజ్ కుమార్, సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల్ రెడ్డి, రామాంజనేయులు, ముద్దం శ్రీనివాస్ యాదవ్, సరిత, శైనాజ్, బాలు, శ్యామ్ మొదలగువారు పాల్గొన్నారు.





## స్వయంభు కాలభైరవ స్వామికి విశేష పూజలు

**జయభేరి, ఉప్పల్ :**

అమావాస్య పర్వదినాన్ని పుష్కరించుకుని... ఉప్పల్ బాగాయతు లోని శ్రీశ్రీశ్రీ స్వయంభు కాలభైరవ స్వామి దేవాలయం నందు విశేష పూజలు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా అఖండ టిం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. విశేష పూజ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు లక్ష్మారెడ్డి అన్న అభిమానులు పాల్గొని జయప్రదం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి లక్ష్మారెడ్డి తో పాటు బిఆర్ఎస్ నాయకులు ఆకుల మహేందర్, అన్న బాలకృష్ణ, మేకల మధుసూధన్ రెడ్డి, గంధం నాగేశ్వర్ రావు, గోనె అర్జున్ రెడ్డి, బాషపల్లీ నిరంజన్ చారి, శామీర్పేట వినోద్ రెడ్డి, కంచమేదీ శివయ్య, బొట్టు వెంకట్ ముదిరాజ్, ఈగ సంతోష్ ముదిరాజ్, పుట్లూరు ఉపేందర్, చింతల నర్సింహ రెడ్డి, షమిర్పేట్ రాకేష్ రెడ్డి, రమాకాంత్ రెడ్డి, కుడూముల ప్రదీప్ రెడ్డి, పంగా రాజేశ్వర్ రెడ్డి, పంగా మహేందర్ రెడ్డి, ఏమండ్ల రాం రెడ్డి, రాజు లింగాయత్, కడిగే శేఖర్, మంద శేఖర్, నర్సింహ రెడ్డి, బుచ్చిరెడ్డి, బొరంపేట రాము, బొరంపెట రవి, శ్రీనివాస్ చారి, భుత్కురి రాఘవేందర్, కిరణ్ కుమార్ గుప్తా, దామోదర్ రెడ్డి, సురేష్, రావుల నవీన్ గౌడ్, మస్తాన్ భాయ్, చంద్రా రెడ్డి, ఆంజనేయులు, రోశయ్య, సిద్ధయ్య, మధు, సల్ల రాజు రెడ్డి, సతీష్ చారి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**శామీర్ పేట్, సెప్టెంబర్ 14 :**

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం వివరాలు...యాదాద్రి జిల్లా బొమ్మలరామారం మండలలోని బోయినపల్లి తాండకు చెందిన కేతావత్ రాము(38), భార్య పిల్లలు ఉన్నారు. పని నిమిత్తం ఏపీ28బీఎస్5048 నెంబర్ గల ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో కొల్తూర్ నారాయణపూర్ రోడ్డు మార్గమధ్యలో ఏపీ21 జెడ్ 248 నెంబర్ గల ఆర్టీసీ బస్సు డీకొన్నాయి. ఈ ప్రమాదంలో రాము అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు. విషయం తెలుసుకున్న కుటుంబీకులు, బంధువులు సంఘటన స్థలానికి చేరుకున్న రోడ్డుపై బైటాయించారు. పోలీసుల జోక్యంతో అక్కడి నుంచి వెళ్లిపోయారు. పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి మృతదేహాన్ని తరలించిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.







## మెడిసిన్ విద్యార్థికి అండగా బండారి లక్ష్మారెడ్డి

**జయభేరి, ఉప్పల్ :**

మీర్ పేట్ HB కాలనీ డివిజన్ కైలాసగిరి కి చెందిన బొడ్డు అశ్విని నల్గొండ మెడికల్ కాలేజీలో MBBS సీటు సాధించడం జరిగింది. ఫీజు కట్టలేని స్థితిలో ఉన్న ఆ కుటుంబానికి అండగా ఉప్పల్ నియోజకవర్గ BRS పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో ఎవరికి ఎంబిబిఎస్ సీటు వచ్చిన తాను అండగా ఉంటున్నట్లు వారి 5 సంవత్సరాల ఫీజు కట్టేందుకు తమ ట్రస్టు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుంది అని ఆయన తెలిపారు. విద్యార్థిని అశ్విని మాట్లాడుతూ... తనను ఆర్థికంగా ఆదుకున్న ఉప్పల్ నియోజకవర్గ BRS పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ HB కాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్లు శ్రీనివాస్ రెడ్డి, గొల్లూరి అంజయ్య, వంజరి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక



**జయభేరి, మేడిపల్లి :**

తెలంగాణ రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి (కేకే న్యూస్) కమలాకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.బుధవారం హైదరాబాద్ నగరంలోని బంజారాహిల్స్ ట్రావెలర్ టైమ్స్ పత్రికా కార్యాలయంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్రాంత జడ్జి మాల్యాద్రి విచ్చేసి మాట్లాడుతూ ప్రస్తుతం సోషల్ మీడియా ప్రభావం సమాజంపై చాలా ఉందని, బాధ్యత కలిగి సామాజిక స్పృహతో మీడియాను నిర్వహించగలిగితే మంచి సమాజాన్ని సృష్టించవచ్చన్నారు. ఉపాధ్యక్షులు మాట్లాడుతూ ప్రస్తుతం వస్తున్న యువతకు మంచి శిక్షణను ఇచ్చినట్లయితే సామాజిక సమస్యల పట్ల మంచి అవగాహనతో పరిష్కారాలు అందించవచ్చు అని అభిప్రాయపడ్డారు. ప్రముఖ న్యాయవాది హెచ్ సి ఉపాధ్యాయ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వాలు చేసిన చట్టం జర్నలిస్టులు చాలా అప్రమత్తంగా ఉండవలసిన పరిస్థితుల్ని ఏర్పరచినట్టు తెలిపారు.

కాబట్టి స్వేచ్ఛ ఉంది అని ఇష్టం వచ్చినట్లు మీడియాను ఉపయోగించినట్లయితే అత్యంత ప్రమాదకరమైన పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందని దానికి సంబంధించి ఎలాంటి న్యాయపరమైన సమస్యలున్న వారిని సంప్రదించవచ్చని తెలియజేశారు. కేకే మీడియా అధినేత సెక్రటరీ జనరల్ కమలాకర్ మాట్లాడుతూ కేవలం ఇబ్బందులకు గురవుతున్న వ్యక్తులకు అండగా నిలబడటానికి ఈ కేకే మీడియాను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. సమాజంలో ఎవరికైనా ఎలాంటి సమస్యలు ఉన్నా వారి కేకే మీడియాను సంప్రదిస్తే పరిష్కారం దిశగా పోరాటం చేస్తామని తెలియజేశారు. అధ్యక్షులు సాయి కాంత్ చివరిగా సోషల్ మీడియా పట్ల చిన్నచూపు చూసిన ఎవరైనా కించపరిచినట్లు మాట్లాడిన మా అసోసియేషన్ సహించబోదని తెలియజేశారు. త్వరలో జిల్లాల వారీగా, మండలాల వారీగా కమిటీలను ఏర్పాటు చేసి అసోసియేషన్ బలోపేతం చేసి సమాజ సమస్యల పట్ల ప్రజలకు భరోసా ఇస్తామని తెలియజేశారు. చివరిగా అధ్యక్షులు వారి అభిప్రాయానికి నూతన కమిటీ మొత్తం వారి సంఘీభావాన్ని తెలియజేశారు.

**నూతన కార్యవర్గం:** తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడుగా సాయి కాంత్ సేతురాం ఎడిటర్ (ట్రావెలర్స్ టైమ్స్),ఉపాధ్యక్షులుగా హరాక్ బహదూర్(జై టీవీ), కామేశ్వరరావు,ప్రధాన కార్యదర్శి గా కమలాకర్ (కేకే న్యూస్), కార్యదర్శి అడ్మిన్ పి.వినయ్ కుమార్ (ఐఆర్డిఏ ఇండియా మీడియా), సంయుక్త కార్యదర్శి గా లావణ్య (ఐటీ టీవీ), కోశాధికారి గా రాధాకృష్ణన్, సాంస్కృతిక కార్యదర్శి గా మీనాక్షి పద్మనాభన్ లు ఎన్నికయ్యారు.



## ‘ఉస్తాద్ భగత్ సింగ్’ నాన్ స్టాప్ పవర్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, హరీష్ శంకర్ ల సక్సెస్ ఫుల్ కాంబినేషన్ లో రాబోతున్న మోస్ట్ ఎవెయిటింగ్ అండ్ క్రేజీ ప్రాజెక్ట్ ‘ఉస్తాద్ భగత్ సింగ్’ హైదరాబాద్ లో నాన్ స్టాప్ పవర్ ప్యాక్డ్ షెడ్యూల్ తో సాగుతోంది. మేకర్స్ రెండు వర్కింగ్ స్టిల్స్‌ను విడుదల చేయడం ద్వారా డబుల్ ట్రీట్ ని అందించారు.ఈ పోస్టర్లలో పవన్ కళ్యాణ్ ఖాకీ డ్రెస్ లో బ్లాక్ షేడ్స్ తో మ్యాచో గా కనిపిస్తున్నారు. ఒక పోస్టర్‌లో దర్శకుడు హరీష్ శంకర్‌తో సీరియస్‌గా మాట్లాడుతున్నట్లు కనిపిస్తుండగా, మరొక పిక్చర్ లో సెట్‌లో ఫెరోషియష్ గా నడుచుకుంటూ వస్తున్నట్లు కనిపించారు.మైత్రీ మూవీ మేకర్స్ నవీన్ యెర్నేని, వై రవిశంకర్ ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. మోస్ట్ హ్యాపెనింగ్ హీరోయిన్ శ్రీలీల ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తోంది.అయనంక బోస్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతాన్ని సమకూరుస్తున్నారు. ఎడిటింగ్ ఛోటా కె ప్రసాద్. స్టంట్ డైరెక్టర్ ద్వయం రామ్‌లక్ష్మణ్ మాస్టర్స్ యాక్షన్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. తారాగణం: పవన్ కళ్యాణ్, శ్రీలీల, అశుతోష్ రానా, నవాబ్ షా, కేజీఎఫ్ ఫేమ్ అవినాష్, గౌతమి, నర్రా శ్రీను, నాగ మహేష్, టెంపర్ వంశీ

## సల్మాన్‌తో కలిసి నటించడం చాలా ఇష్టం

బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్ నటించిన దంగల్ సినిమాతో సిల్వర్ స్క్రీన్‌పై ఎంట్రీ ఇచ్చింది ఢిల్లీ భామ సన్యా మల్హోత్రా ఈ చిత్రంలో వన్ ఆఫ్ ది ఫీమేల్ రెజ్లర్ బబితా కుమారి పాత్రలో ఇంప్రెస్ చేసింది. ఇటీవలే షారుఖ్‌ఖాన్ టైటిల్ రోల్‌లో నటించిన జవాన్ చిత్రంలో కీలక పాత్రలో నటించింది. బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉన్న సన్యామల్హోత్రా చిట్ చాట్ సెషన్‌లో చెప్పిన మాట ఒకటి ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఇంతకీ అదేంటి అనుకుంటున్నారా..? తనకు సల్మాన్ ఖాన్‌తో కలిసి నటించడం చాలా ఇష్టమని చెప్పింది సన్యా మల్హోత్రా. ప్రేక్షకులు కూడా నేను సల్మాన్‌ఖాన్‌తో నటించాలని కోరుకుంటున్నారు. ఆయనతో కలిసి పనిచేయాలంటే అంచనాలకు మించిపోయే బెస్ట్ స్క్రిప్ట్ కావాలని చెప్పుకొచ్చింది సన్యా మల్హోత్రా. ఇప్పుడీ వీడియో నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. సల్మాన్ ఖాన్ ప్రస్తుతం టైగర్ ఫ్రాంఛైజీలో వస్తున్న టైగర్ 3లో నటిస్తున్నాడు. మనీశ్ శర్మ దర్శకత్వంలో వస్తోన్న ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ కత్రినా కైఫ్ హీరోయిన్‌గా నటిస్తోంది. బీటౌన్ బాద్ షా షారుఖ్ ఖాన్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. కొన్ని రోజుల క్రితం పులి గాయ పడింది.. అంటూ అందించిన టైగర్ 3 లుక్ ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తోంది. టైగర్ 3 దీపావళి కానుకగా నవంబర్ 10న విడుదల కానుంది.





## ‘డెవిల్’ నుంచి ‘మాయే చేసే..’ సిద్ శ్రీరామ్ పాడిన సాంగ్

వైవిధ్యమైన సినిమాలను చేస్తూ తనదైన గుర్తింపు సంపాదించుకున్న టాలీవుడ్ హీరో నందమూరి కళ్యాణ్ రామ్. ఆయన కథానాయకుడిగా నటిస్తోన్న లేటెస్ట్ పీరియాడిక్ స్పై థ్రిల్లర్ ‘డెవిల్’. ‘ది బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్’ ట్యాగ్ లైన్. టైటిల్ వింటుంటేనే కథానాయకుడు సినిమాలో విలన్స్‌ను ఏ రేంజ్‌లో ఓ ఆటాడుకుంటాడనే విషయం స్పష్టమవుతుంది. యాక్టర్‌గా నందమూరి కళ్యాణ్ రామ్‌లోని ఓ కొత్త కోణాన్ని ఎలివేట్ చేయనుందనే విషయం స్పష్టమవుతుంది. రీసెంట్‌గా విడుదలైన ‘డెవిల్’ టీజర్‌తో ఈ సినిమాపై అప్పటికే ఉన్న అంచనాలు మరింతగా పెరిగాయి. నవంబర్ 24న ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ చేస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి ‘మాయే చేసే..’ అనే పాటను సెప్టెంబర్ 19న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ తెలియజేశారు. ఐకాన్ మ్యూజిక్ నుంచి ఈ సినిమా పాటలను విడుదల చేస్తున్నారు. అభిషేక్ నామా ‘డెవిల్’ మూవీని డైరెక్ట్ చేస్తూ నిర్మించారు. సినిమా కోసం అందరూ ఎంత ఆసక్తిగా ఎదురు చూస్తున్నారో తెలుసు. ఈ చిత్రంలోని పాటలు ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేస్తుంది. అందులో నుంచి ‘మాయే చేసే..’ పాటను సెప్టెంబర్ 19న విడుదల చేస్తున్నాం. ఇది ప్రారంభం మాత్రమేనని, ప్రేక్షకులకు ఈ మూవీ మంచి మ్యూజికల్ జర్నీని మరుపురాని అనుభూతినిస్తుందని మేకర్స్ తెలిపారు. ప్రముఖ సింగర్ సిద్ శ్రీరామ్ పాడిన ఈ పాటకు హర్ష వర్ధన్ రామేశ్వర్ సంగీతాన్ని అందించారు. సత్య ఆర్.వి పాటను రాశారు. నందమూరి కళ్యాణ్ రామ్, సంయుక్త అద్భుతమైన పెర్ఫామెన్స్ చేశారు. ఇద్దరి మధ్య కెమిస్ట్రీ, సినిమా కథ, కథనం ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఎన్నో మంచి చిత్రాను మనకు అందించిన అభిషేక్ పిక్చర్స్ సంస్థ ఈ సినిమాను రూపొందిస్తోంది. శ్రీకాంత్ విస్సా ఈ చిత్రానికి మాటలు, స్క్రీన్ ప్లే, కథను అందించారు. హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీత సారథ్యం వహిస్తుండగా సౌందర్ రాజన్ సినిమాటోగ్రాఫర్‌గా వర్క్ చేశారు. గాంధీ నడికుడికర్ ఈ సినిమాకు ప్రొడక్షన్ డిజైనర్‌గా బాధ్యతలను నిర్వహించారు. తమ్మిరాజు ఎడిటర్‌గా వర్క్ చేస్తున్నారు. ఏ ఫిల్మ్ బై అభిషేక్ పిక్చర్స్ నటీనటులు: నందమూరి కళ్యాణ్ రామ్, సంయుక్త తదితరులు

## వ్యాపార రంగంలోకి అడుగుపెట్టిన నయనతార

‘జవాన్’ చిత్రంతో బాలీవుడ్‌లోకి అరంగేట్రం చేసింది అగ్ర కథానాయిక, లేడీ సూపర్ స్టార్ నయనతార. ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం దేశవ్యాప్తంగా భారీ వసూళ్లను రాబడుతోంది. ఈ సినిమాలో నయనతార అభినయానికి చక్కటి ప్రశంసలు దక్కుతున్నాయి. ప్రస్తుతం జవాన్ సక్సెస్‌ను నయన్ ఎంజాయ్ చేస్తోంది. ఈ సంతోష సమయంలో ఈ లేడీ సూపర్ స్టార్ కీలక ప్రకటన చేసింది. వ్యాపార రంగంలోకి అడుగు పెట్టినట్లు సోషల్ మీడియా ద్వారా ప్రకటించింది. స్కిన్ కేర్ ప్రొడక్టన్ బిజినెస్‌ను ప్రారంభించినట్లు వెల్లడించింది. ఆరేళ్ల కృషి, ప్రేమను అందరితో పంచుకోవడానికి ఎంతో సంతోషిస్తున్నట్లు తెలిపింది. ఈనెల 29 నుంచి తమ ప్రయాణం మొదలు కాబోతున్నట్లు పేర్కొంది. స్కిన్ కేర్‌కు సంబంధించిన ప్రొడెక్ట్‌స్‌ను తమ అధికారిక సైట్ 9SKINOfficial ద్వారా కొనుగోలు చేయొచ్చని వెల్లడించింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. ఇది చూసిన అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు కొత్త బిజినెస్ సక్సెస్ కావాలని కోరుకుంటూ పోస్టులు పెడుతున్నారు.



## 'మ్యాడ్' నుంచి మొదటి పాట

ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మునుపెన్నడూ చూడని తరహాలో యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'మ్యాడ్'తో అలరించడానికి సిద్ధమవుతోంది. సూర్యదేవర నాగ వంశీ సమర్పిస్తున్న ఈ సినిమాతో సూర్యదేవర హారిక నిర్మాతగా పరిచయమవుతున్నారు. ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పై సాయి సౌజన్య ఈ చిత్రానికి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ వినోదాత్మక చిత్రంలో నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్, శ్రీ గౌరీ ప్రియా రెడ్డి, అనంతిక సనీల్‌కుమార్, గోపికా ఉద్యాన్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు.ధమాకా వంటి బ్లాక్ బస్టర్ ఆల్బమ్ అందించిన భీమ్స్ సిసిరోలియో ఈ చిత్రానికి సంగీతం సమకూరుస్తున్నారు. మ్యాడ్ సినిమా నుంచి సెప్టెంబర్ 14న "ప్రౌడ్సే బోలో ఐ యామ్ సింగిల్" అనే సింగిల్స్ గర్వించదగిన గీతాన్ని విడుదల చేసింది చిత్ర బృందం.ఈ పాట జీవితంలో మింగిల్ కాకుండా.. సింగిల్ గా సంతోషంగా, గర్వంగా ఎలా ఉండవచ్చో ప్రధాన పాత్రలకు వివరిస్తున్నట్టుగా సాగింది. 'ప్రౌడ్సే బోలో ఐ యామ్ సింగిల్' పాట సంగీతం ఎవరితోనైనా కాలు కదిపించేలా ఉంది. ఇక సాహిత్యం యువత మెచ్చేలా.. ముఖ్యంగా లింగభేదాలు లేకుండా ప్రతి యొక్క సింగిల్ ని కట్టిపడేసేలా ఉంది. ఈ చిత్రంతో కళ్యాణ్ శంకర్ దర్శకుడిగా పరిచయమవుతున్నారు. షామ్‌దత్ సైనుద్దీన్, దినేష్ కృష్ణన్ బి ఛాయాగ్రాహకులుగా వ్యవహరిస్తున్నారు. నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. 'ప్రౌడ్సే బోలో ఐ యామ్ సింగిల్' పాట ప్రేక్షకుల్లో, ముఖ్యంగా యువతలో సినిమా చూడాలనే ఆసక్తిని రెట్టింపు చేసేలా ఉంది. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడికానున్నాయి. తారాగణం & సాంకేతిక నిపుణుల వివరాలు: తారాగణం: నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్, శ్రీ గౌరీ ప్రియా రెడ్డి, అనంతిక సనీల్ కుమార్, గోపికా ఉద్యన్, రఘుబాబు, రచ్చ రవి, మురళీధర్ గౌడ్, విష్ణు, అంతోనీ, శ్రీకాంత్ రెడ్డి



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com